మెట్రో ప్రయాణీకులకు తప్పని నిరీక్షణ

హైదరాబాద్, మార్చి 20 ప్రభాతవార్త
రోజు రోజుకూ మెట్రో ప్రయాణికుల రద్దీ అనూహ్యంగా పెరుగుతోంది. ఎండల తీవ్రత పెరుగుతుండటంతో నగర వాసులు మెట్రో వైపు మొగ్గు చూపుతున్నారు. మెట్రోల్లో కనీసం నిల్చుని ప్రయాణం చేసేందుకు కూడా అవకాశం లేని పరిస్థితి నెలకొంది, ప్రతి మెట్రోస్టేషన్లో ఇప్పటికే కనీసం రెండు రైళ్లకు సరిపడా ప్రయాణికులు ప్రతి ట్రిప్పు కోసం పడిగాపులు కాస్తున్నారు. వేసవి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికిప్పుడు అదనపు కోచ్లను ఏర్పాటు చేసే అవకాశం లేక పోయినా అదనపు ట్రిప్పులను పెంచేందుకు హైదరాబాద్ మెట్రోరైల్ చర్యలు చేపడుతోంది.

కొత్త కోచ్లు లేనట్లేనా..

ప్రయాణికుల రద్దీ మేరకు మెట్రో సర్వీసులను ఇప్పుడున్న 3 కోచ్ల నుంచి 6 కోచ్లకు పెంచేందుకు ఏడాది. క్రితమే ప్రణాళికలను రూపొందించారు. మహారాష్ట్రలోని నాగపూర్ మెట్రో నుంచి మెట్రో కోచ్లను తెప్పించనున్నట్లు ప్రతిపాదించారు. ఈ మేరకు ఎల్అండ్టీ అధికారులు సైతం కొత్త కోచ్లను తెప్పించనున్నట్లు పలు సందర్భాల్లో పేర్కొన్నారు. కానీ ఇప్పటి వరకు ఆ దిశగా ఎలాంటి పురోగతి లేదు. మరోవైపు ఎప్పటి వరకు వచ్చే అవకాశం ఉందనే విషయంలోనూ స్పష్టత లేకుండా పోయింది.

పెరిగిన ఎండలు..బోగీల్లో సరిపోనీ ఏసీ

ప్రతి నాలుగైదు నిమిషాలకోసారి మెట్రో రైలు నడుపుతామన్న అధికారుల మాటలకు ప్రకటనలకే పరిమితమవుతున్నాయని ప్రయాణికులు గగ్గోలు పెడుతున్నారు. కొన్ని సందర్భాల్లో 8 నుంచి 10 నిమిషాల పాటు నిరీక్షణ తప్పడంలేదని చెబుతున్నారు. కొన్ని సార్లు ఉద్యోగులు, విద్యార్థులు, వివిధ వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల నిమిత్తం మూడు మెట్రో కారిడార్ల పరిధిలోని 54మెట్రో స్టేషన్లకు చేరుతున్న ప్రయాణికులు ప్లాట్ఫారాలపై కిక్కిరిసిపోతున్నారు. రైలులోకి ప్రవేశించే సమయంలోనూ తోపులాట తప్పడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక బోగీల్లోనూ బయటి వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఏసీని పెంచడం లేదా తగ్గించడం చేస్తున్నట్లు అధికారులకు చెబుతున్నారు. కానీ.. మధ్యాహ్నం వేళల్లో బోగీల్లో ఉక్కపోతతో ప్రయాణికులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు విలవిల్లాడుతున్నారు.

పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్య..

ప్రస్తుతం ప్రతి రోజూ సుమారు 5.5 లక్షల మందికి పైగా ప్రయాణం చేస్తుండగా వచ్చే ఏప్రిల్, మే నెలల్లో ప్రయాణికుల రద్దీ 5.50 లక్షలకు పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే ఉదయం, సాయంత్రం వేళల్లో జనం కిక్కిరిసి ప్రయాణిస్తుండగా ఏప్రిల్ నాటికి పరిస్థితి మరింత ఇబ్బందిగా మారనుంది. ప్రస్తుతం సాధారణ రోజుల్లో మూడు కారిడార్లతో కలిసి రద్దీ 4.5 నుంచి 5లక్షలుకాగా.. సెలవు రోజుల్లో రద్దీ 5.5 లక్షలకుపైగా చేరవవుతోందని పేర్కొన్నాయి. సాధారణ రోజుల్లో అత్యధికంగా ఎల్బీనగర్ - మియాపూర్ నిత్యం సరాసరిన సుమారు 2.75 లక్షల మంది జర్నీ చేస్తున్నారని.. ఆతర్వాత నాగోల్ - రాయదుర్గం మార్గంలో 2.5లక్షల మంది రాకపోకలు సాగిస్తున్నారని.. ఇక జేబీఎస్ - ఎంజీబీఎస్ రూట్లలో రద్దీ.. వేలుగా ఉంటుందని తెలిపాయి. నగరంలో అన్ని మెట్రో స్టేషన్ల వద్ద ప్రయాణికులు తమ ద్విచక్ర వాహనాలు, కార్లను పార్కింగ్ చేసుకునే అవకాశం లేకపోవడం, పార్కింగ్ ఉన్న చోట చార్జీల బాదుడు షరామామూలే. సమీప కాలనీలు, బస్తీలకు చేరుకునేందుకు ఆటోలు, క్యాబ్లను ఆశయించి జేబులు గుల్ల చేసుకోవాల్సి వస్తోందని ప్రయాణికులు అంటున్నారు. మరోవైపు నగరంలో మెట్రోలను తీవ్రమైన నష్టాల్లో నడుపుతున్నట్లు చెబుతున్న ఎల్అండ్టీ కొత్త కోచ్లను ప్రవేశపెట్టేందుకు సంసిద్ధంగా ఉందా? అనే అంశం కూడా సందేహాస్పదమే

మీ ఏరియాలో దోమల బెడద ఉందా?

-మై జిహెచ్ఎంసి యాప్లో రిక్వెస్ట్ పెట్టడండి
-ఫోటో, ఏరియా డౌన్లోడ్ చేస్తే చాలు
-ఫాగింగ్ సిబ్బంది వెంటనే వచ్చేస్తారు
-మొదటగా జూబ్లీహిల్స్ సర్కిల్లో అమలు

హైదరాబాద్, మార్చి 20,ప్రభాతవార్త:
గ్రేటర్ వాసులకు ఏ సమస్యనైనా అధికారుల దృష్టికి వెంటనే తీసుకెళ్లే సరికొత్త యాప్ అందుబాటులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఆ యాప్ పేరే మై జీహెచ్ఎంసీ. ఈ యాప్ ను డౌన్ లోడ్ చేసుకుని రహదారులపై గుంతలు, చెత్త, మురుగు నీటి వ్యవస్థ బాగోలేకపోయినా.. ఇలా ఏ సమస్య అయినా ఒక ఫోటో తీసి యాప్ లో అప్ లోడ్ చేస్తే చాలు...ఎక్కడైతే పొరులు యాప్ లాగిన్ చేసి రిక్వెస్ట్ పెట్టారో ఆ లొకేషన్,రిక్వెస్ట్ ఆటోమేటిక్ గా ఆఫీసర్ కి చేరుతుంది. దీంతో ఎంటమాలజిస్ట్ దాన్ని ఫాగింగ్ వర్కర్కి అసైన్ చేస్తారు. ఫాగింగ్ చేస్తున్న ఫోటో లాటిట్యూడ్ లాంగిట్యూడ్ తో సహా అప్ లోడ్ చేసి పరిష్కారం అయిపోయిందని అప్డేట్ చేస్తారు. జిహెచ్ఎంసిలో ఉన్న ఫాగింగ్ వర్కర్స్ కు తగినన్ని స్లాట్స్ అందుబాటులో ఉంటాయి. ఒకసారి రిక్వెస్ట్ చేసిన తర్వాత 100 మీటర్ల ప్రాంతం వరకు, వారం వరకు ఆప్రాంతం నుంచి రిక్వెస్ట్ రాకుండా నిరోధించబడుతుంది. ఈ ఫాగింగ్ ఆన్ రిక్వెస్ట్ ఫీచర్ని మై జిహెచ్ఎంసి యాప్ లో మొదటగా ప్రయోగాత్మకంగా జూబ్లీహిల్స్ సర్కిల్ లో మొదటగా వాడి ఫలితాలను బట్టి తర్వాత మొత్తం జిహెచ్ఎంసికి విస్తరించనున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువ ఇంజనీర్ దుర్మరణం

నార్సింగి, మార్చి 20 ప్రభాతవార్త : గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ యువ ఇంజనీర్ దుర్మరణం చెందిన విషాదకర సంఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... వికారాబాద్ జిల్లా దారూర్ మండలం కేరెళ్లి గ్రామానికి చెందిన కుమ్మరి రాములు కుమారుడు కుమ్మరి నవీన్ చారి(25). గచ్చిబౌలిలో ఇంజనీర్గా పని చేస్తున్నాడు. ఇతడు పని ముగించుకొని తన బైక్పై ఇంటికి వస్తుండగా కోకాపేట్లోని టిగ్రిల్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ సంఘటనలో కాళ్లు, నడుము, తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గుర్తించి అంబులెన్స్లో చికిత్స నిమిత్తం కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించారు. ఆపుత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు ప్రమాదం జరిగిన సంఘటన స్థాలంను పరిశీలించారు. మృతహంను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కూకట్పల్లిలో స్వల్ప అగ్ని ప్రమాదం..

కెపిహెచ్బి కాలనీ, మార్చి 20, ప్రభాతవార్త : హైదరాబాద్ లోని కూకట్పల్లి పీఎస్ పరిధిలో స్వల్ప అగ్ని ప్రమాదం సంభవించింది. కేపీహెచ్బీ మెట్రో స్టేషన్ ఆనుకుని ఉన్న ఓ బిల్డింగ్లో 5 అంతస్తులో ఉన్న టైలరింగ్ షాప్లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. దీంతో ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి

గచ్చిబౌలి, మార్చి 20 ప్రభాతవార్త :
మద్యం మత్తులో ఉన్న వ్యక్తి అనుమానస్పద స్థితిలో మృతిచెందిన సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... కొండాపూర్ మజీద్బండ పరిధిలోని అంబేద్కర్ నగర్లో నివాసం ఉండే పెండ్యాల రాజు(35) స్థానికంగా కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రాజుకు భార్య లావణి, ఇద్దరు కుమారులు ఉన్నారు. కాగా రాజు గతకొంత కాలంగా మద్యానికి బానిసగా మారి కూలి పనులకు సైతం వెళ్లకుండా ఇంటి వద్దే ఖాళీగా ఉంటున్నాడు. గత రెండు రోజులు క్రితం రాజు భార్య లావణి, తన ఇద్దరు కుమారులతో కలిసి పటాన్చెరు పరిధిలోని చిట్కుల్లో గల తన పుట్టింటికి వెళ్లింది. ఈ క్రమంలో రాజు ఇంటి వద్ద ఒక్కడే ఉండగా, ఓ గుర్తు తెలియని రాజు స్నేహితుడు వచ్చి ద్విచ క్రవాహనం మీద తీసుకువెళ్లాడు. అనంతరం మద్యం మత్తులో ఉన్న రాజును బుధ వారం రాత్రి 10.30 గంటల ప్రాంతంలో ఇంటి ముందు ఉన్న అరుగు మీద వదిలి పెట్టి వెళ్లిపోయాడు. గురువారం ఉదయం పక్క ఇంటి వారు లేచి చూడగా, రాజు నిర్జీవంగా చనిపోయి కనిపించాడు. దీంతో వారు కుటుంబ సభ్యులకు, పోలీ సులకు సమాచారం అందించగా, సంఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా రాజు శరీరం మీద స్వల్ప గాయాలు ఉన్నాయని, ఎక్కడైన పడిపోయిన కారణంగా తగిలిన గాయాలా లేక ఏవరైనా దాడి చేశారా అనే విషయమై పోలీసులు అరా తీస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక తరువాతే రాజు ఏ విధంగా చనిపోయాడనే విషయం తెలుస్తుందని పోలీసులు తెలిపారు.

ఇంటర్వ్యూ కోసం వచ్చిన యువకుడి అదృశ్యం

హయత్నగర్, మార్చి 20 ప్రభాతవార్త:
ఇంటర్వ్యూ కోసం తండ్రి తో పాటు నగరానికి వచ్చిన యువకుడు కన్పించకుండా పోయిన సంఘటన హయత్నగర్ పోలీస్స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడ జిల్లా జగన్నాధపురానికి చెందిన బీశెట్టి రుద్రేశ్వరరావు ఆయన కుమారుడు సుజయ్(23) ఇంటర్వ్యూ నిమిత్తం ఈనెల 17న నగరానికి వచ్చారు. రాత్రి భోజనం ముగించుకుని ఇరువురు పెద్దఅంబర్పేట సమీపంలోని అన్నపూర్ణ లారీ ట్రాన్స్పోర్టు ఆఫీస్లో పడుకున్నారు. తెల్లవారుజామున 3.30 గంటలకు లేచి చూసేసరికి సుజయ్ కన్పించలేదు. చుట్టుపక్కల వారితో పాటు తెలిసిన వారిని విచారించినా ఫలితం లేకపోవడంతో రుద్రేశ్వరరావు గురువారం హయత్నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గాంధీ ఆసుపత్రిలో ఎమర్జెన్సీ కోసం 30 పడకల ఏర్పాటు

సమావేశంలో పాల్గొన్న వైద్య బృందం

సికింద్రాబాద్, మార్చి 20 ప్రభాతవార్తః
సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో నూతనంగా 30 పడకలను ఏర్పాటు చేసినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ రాజ్కుమారి తెలిపారు. నానాటికి రోగుల సంఖ్య పెరుగుతున్న కారణంగా వీటి సంఖ్యను పెంచినట్లు వివరించారు. పెంచిన ఈ పడకలు అత్యవసర విభాగంలో అందుబాటులో ఉంటాయన్నారు. వీటిలో 15 పడకలు శస్త్రచికిత్స విభాగం కోసం, మరో 15 పడకలు వైద్య చికిత్స విభాగం కోసం కేటాయించినట్లు సూపరింటెండెంట్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అమే మాట్లాడుతూ అత్యవసర విభాగంలో రోగులకు మరింత మెరుగైన సేవలు అందించడంలో తోడ్పడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ కె. సునీల్, విభాగాధిపతులు డాక్టర్ ఎల్. సునీల్ కుమార్, డాక్టర్ రాజా రామ్, డాక్టర్ వాల్యాతో పాటు పలువురు వైద్య అధికారులు, నర్సింగ్, సాంకేతిక, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

పర్వతాపూర్ డబుల్ బెడ్రూమ్ ఇళ్ల వద్ద ఆందోళన

మేడిపల్లి, మార్చి 20 ప్రభాతవార్త : మేడిపల్లి మండలం పర్వతాపూర్ లోని డబుల్ బెడ్రూమ్ ఇళ్ల వద్ద ఇతరులు వచ్చి ఉంటున్నారని ఆరోపిస్తూ పలువురు ఇంటి పట్టాలు ఉన్న లబ్దిదారులు గురువారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు లబ్దిదారులు మాట్లాడుతూ అర్హులైన లబ్దిదారులు కాకుండా ఇతరులు వచ్చి తమ ఇండ్లలో ఉంటున్నారని, ఇంటి పట్టాలు ఉన్న వారిని కాకుండా ఇతరులు వచ్చి ఉంటున్నారని ఆరోపించారు. డబుల్ బెడ్రూమ్లలో ఉండే వారు గతంలో 60 గజాల పట్టాలు ఇచ్చారని, సుమారు 400 మందికి పట్టాలు ఉన్నాయని తెలిపారు. గతంలో బేస్మెంట్ వరకు నిర్మాణాలు చేయగా, కూల్చివేసి డబుల్ బెడ్రూమ్లు నిర్మించారని తెలిపారు. అప్పటి రాజకీయ నాయకులు ఇచ్చిన హామీ మేరకు తాము తమ పట్టా స్థలంలో ఇళ్లు నిర్మించారని, ఇందులో తమకే ఇళ్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఇళ్లు మంజూరు చేసి రెండు సంవత్సరాలు గడిచినా ఇంత వరకు తమకు అప్పగించడం లేదన్నారు. కాగా ఇరువర్గాల మధ్య తోపులాట, ఘర్షణ జరుగడంతో పలువురికి స్వల్పంగా గాయాలు అయ్యాయి. మేడిపల్లి సిఐ గోవిందరెడ్డి, ఇతర సిబ్బంది అక్కడికి చేరుకుని వారిని చెదరగొట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొన్నారు.

నిధుల కేటాయింపుపై సిఎం కృతజ్ఞతలు

-విసి. ప్రొ.కుమార్ మొలుగరం

తార్నాక, మార్చి 20 ప్రభాతవార్త : ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉన్నతికి ఆర్థిక తోడ్పాటునందిస్తూ బడ్జెట్ లో నిధులు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం కృతజ్ఞతలు తెలిపింది. తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా ఉన్నత విద్యారంగంలో చారిత్రక పాత్ర పోషిస్తూ వస్తున్న ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ఆర్థిక ప్రోత్సాహాన్ని పెంచటం పట్ల ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు.

మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు

-బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్

జీడిమెట్ల, మార్చి 20, ప్రభాతవార్త
129 సూరారం డివిజన్ షాపూర్ నగర్ ప్రధాన రహదారిలోని ఎం.జె గార్డెన్స్ నందు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ఆధ్వర్యంలో గురువారం "దావత్ ఇ ఇఫ్తార్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శంభీపూర్ రాజు ముఖ్య అతిథులుగా హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు. మతాలకతీతంగా ఇతరులు ఇఫ్తార్ విందులో పాల్గొనడం సోదరభావాన్ని పెంచి లౌకిక విలువలను కాపాడుతాయి. ముస్లిం సోదరులు నెలరోజులపాటు అత్యంత కఠిన నియమాలతో ఆ అల్లాను ప్రార్థిస్తారని, అల్లా దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు ఖర్జూర తినిపిస్తూ ఉపవాసాన్ని విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో పలు డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు, మతపెద్దలు, మైనార్టీ నాయకులు, మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

బేగంపేట్ హరితప్లాజా హోటల్లో జరిగిన మిస్ వరల్డ్ అందాలపోటీల విలేకరుల సమావేశానికి హాజరైన మిస్ వరల్డ్ క్రిస్టినా పిస్జ్కోవా

కంటోన్మెంట్ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

-మంత్రి పొన్నం ప్రభాకర్

కంటోన్మెంట్,మార్చి 20 ప్రభాతవార్త:
కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గురువారం కంటోన్మెంట్ 7వ వార్డులోని ఆశా ఆఫీసర్స్ కాలనీ,గాంధీ నగర్ ప్రాంతాల్లో రూ.1.15 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మధ మల్లికార్జున్, జాయింట్ సిఈఓ పల్లవి విజయ్ వన్నీలతో కలిసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొన్నం మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డులోని బస్తీలు, కాలనీలు కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉండడం వల్ల అభివృద్ధి పనులు కుంటుపడ్డాయన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. మంనీటి సమస్య పరిష్కారానికి 5.9 ఎంజిడీల నుంచి 6.9కి పెంచామన్నారు. మంచినీటిని స్టోరేజ్ చేసుకునే రిజర్వాయర్లు లేక పోవడం వల్ల కొంత నీటి కొరత ఉందన్నారు. ఎమ్మెల్యే శ్రీగణేష్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలు మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధికి ఎస్పెషల్ డెవలప్మెంట్ నిధి కింద 9.40 కోట్లు నిధులు మంజూరైయ్యాయన్నారు. అందులో 1.15 కోట్లతో రోడ్డు పనులను ప్రారంభిస్తున్నామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే, బోర్డు మెంబర్ ఉన్నప్పటికి కనీసం మంచినీటిని కూడా సరఫరా చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, జయ్ప్రకాశ్, కాంగ్రెస్ నాయకులు, తేలుకుంట సతీష్ గుప్త, ముప్పిడి మధుకర్, మురళీ ముదిరాజ్, నాగినేని సరిత, భవాని, ధనలక్ష్మి, సురవి శ్యామ్ సుందర్ రెడ్డి, తేజేపాల్, రంగ రవిందర్ గుప్త, చిత్రబోయిన సంతోష్ యాదవ్, బద్రి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

7వ వార్డులో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ వేడుకల్లో ప్రసంగిస్తున్న ,ఎమ్మెల్యే శ్రీగణేష్, మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పల్లవి వన్నీ తదితరులు

ఇచ్చిన హామీల అమలు ఎప్పుడు ? : ఎమ్మెల్యే తలసాని

-69మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

బేగంపేట మార్చి 20,ప్రభాతవార్త
ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు ఎప్పుడు చేస్తారని,సనత్నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.గురువారం సికింద్రాబాద్లోని తహశీల్దార్ కార్యాలయంలో సికింద్రాబాద్,అమీర్పేట తహశీల్దార్ మండలాల పరిధిలోని 69మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేసారు.సికింద్రాబాద్ తహశీల్దార్ పరిధిలో 37చెక్కులలో 20కళ్యాణలక్ష్మి,17షాదీముబారక్ ,అమీర్పేట తహశీల్దార్ పరిధిలో 15మంది కళ్యాణలక్ష్మి కింద చెక్కులను పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొలను లక్ష్మీ,కుర్మహేమలత,మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి,అత్తెల్లి మల్లిఖార్జునగౌడ్, సికింద్రాబాద్ తహశీల్దార్ పాండు నాయక్, అమీర్పేట తహశీల్దార్ కార్యాలయ అధికారులు కిరణ్కుమార్,కుమారస్వామి,బీఆర్ఎస్పార్టీ డివిజన్ అధ్యక్షులు కొలను బాలిరెడ్డి,అత్తెల్లి శ్రీనివాస్ గౌడ్,హన్మంతరావు,వెంకటేషన్రాజు,శ్రీనివాస్గౌడ్ ,నాయకులు ప్రేమ్కుమార్,శేఖర్,లక్ష్మీపతి, నర్సింహ, రాజేష్ ముదిరాజ్, ఆంజనేయులు, మహేష్ యాదవ్,బలరాం,జమీర్,నోమాన్,వనం శ్రీనివాస్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

వాస్తవానికి దూరంగా రాష్ట్ర బడ్జెట్.....
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వాస్తవానికి దూరంగా ఉందని,అది తూతూ బడ్జెట్ అని మాజీ మంత్రి ,సనత్నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు.గురువారం సికింద్రాబాద్లోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో తలసాని విలేఖరులతో మాట్లాడారు.గత సంవత్సరం బడ్జెట్లో ప్రకటించిన నిధులలో ఎంత మేర ఖర్చు పెట్టారో కూడా ప్రజలకు స్పష్టం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం ఉందన్నారు.కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలనే కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్లో పొందుపర్చడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. ఒక్కో నియోజకవర్గానికి 3500ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు గత బడ్జెట్లో కూడా ప్రకటించారని,ఎక్కడ ఇచ్చారో చూపిస్తారా అని ప్రశ్నించారు.అధికారం కోసం అనేక రకాల హామీలు ఇచ్చి ప్రజలకు లేని పోని ఆశలు కల్పించారని, అధికారంలోకి వచ్చి 15నెలలు అవుతున్నా హామీలు అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు. వరద ముంపు సమస్య పరిష్కారం కోసం నాలాలో పూడిక తొలగింపు పనులకు తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని గుర్తు చేసారు.ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం తమ చిత్త శుద్ధిని నిరూపించుకోవాలని చెప్పారు.

సికింద్రాబాద్ ఆర్డీవో కార్యాలయం వద్ద లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తలసాని.

మాతృమూర్తులు, పిల్లలకు కలిపి ఇండియా టీన్స్ ఫ్యాషన్ లీగ్
-ఉర్దూ యూనివర్సిటీలో ఆవిష్కరణ

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న సమాజ, విజ్జార్ ప్రతినిధులు

గచ్చిబౌలి, మార్చి 20 ప్రభాతవార్త

మాతృమూర్తులు, వారి పిల్లలను ఒకే వేదిక మీద నిర్వహించే ఫ్యాషన్ ఈవెంట్ ఇండియా టీన్స్ ఫ్యాషన్ లీగ్, మిసెస్ ఇండియా బ్యూటీ పిగెంట్-2025ని గురువారం గచ్చిబౌలిలోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీలో ఆవిష్కరించారు. దేశ వ్యాప్తంగా ఈ ఈవెంట్‌కు సంబంధించిన ఆడిషన్స్ కొనసాగు తుండగా, ఫైనల్స్ మే నెలలో ఉర్దూ యూనివర్సిటీలో నిర్వహిం చనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈమేరకు గురువారం నిర్వ హించిన సమావేశంలో ఈవెంట్ బ్రోచర్‌ను ఆవిష్కరించడంతో పాటు వివరాలు వెల్లడించారు. మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీలోని సమానా కాలేజ్ ఆఫ్ డిజైన్, విజ్జార్ ఎంటర్ టైన్‌మెంట్స్ ఆండ్ ఈవెంట్స్‌ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సమానా కాలేజ్ ఆఫ్ డిజైన్ స్టడీస్ చైర్మన్ సమానా హుస్సేనీ, విజ్జార్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రతి నిధి సుచరితలు మాట్లాడుతూ సాంప్రదాయ రీతిలో అందాన్ని నిర్వ చించే పద్ధతికి భిన్నంగా వివాహిత మహిళల రూప లావణ్యాలు, తెలివితేటలు, వారి విజయగాథలు ఆధారంగా పోటీలు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. మాతృమూర్తులు వారి పిల్లలు కలిసి ఒకే వేదికను పంచుకోవడం ద్వారా కుటుంబ బంధాలను మరింత పటిష్టం చేసు కునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మనోజ్ పట్వ ర్ధన్, అభిషేక్ అగర్వాల్‌లతో పాటు నిర్వాహకులు పాల్గొన్నారు.

నటులకు భాష ,అభినయం, రూపం ప్రధానం

పురస్కారాలు ప్రదానం చేసిన దృశ్యం

చిక్కడపల్లి, మార్చి 20 ప్రభాతవార్త:

టి వి నటులకైనా సినీ నటులకైనా భాష అభినయం రూపం ప్రధా నం అని ఆంధ్ర ప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ అధ్యక్షుడు పి.విజయ బాబు అన్నారు. గురువారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై అభినందన సంస్థ ఆధ్వర్యంలో అంతర్జా తీయ మహిళా దినోత్సవం సందర్భంగా 'అభినందన-సీల్‌వెల్ టీవీ అవార్డుల' ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వాహక సంస్థ అధినేత్రి డాక్టర్ ఇ.భవానీ ఆధ్వర్యంలో జరిగింది. ప్రముఖ నటులు ప్రదీప్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉత్తమ కుటుంబకథా ధారా వాహికలు కింద 'పడమటి సంధ్యారాగం, మనసంతానువ్వే దర్శకు డు రాధా కృష్ణ తో పాటు నటీ నటుల కు అవార్డ్స్ ప్రదానం చేసి ప్రసంగించారు. సంప్రదాయ కుటుంబ కదా సీరియల్స్ ను ఎన్ను కోవటం అభినందనీయం అన్నారు. ప్రముఖ నటులు ప్రదీప్ మా ట్లాడుతూ టివీ సీరియల్స్ వాస్తవ జీవితాలకు దర్పణం అన్నారు. వీటిని విమర్శించే వారికి తగిన అర్హత లేదన్నారు. నేడు తెలుగు సీరియల్స్ వందల మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయని, టివీ శక్తి వంత సాధనం సినిమా వారు కూడా టివి వైపు వస్తున్నా రన్నారు. సినీ జర్నలిస్ట్ అధినేత సంజయ్‌కిషోర్ తదితరులు పా ల్గొనగా అభినందన భవాని స్వాగతం పలుకగా తొలుత లాస్య అంజలి భరత నాట్యం ఆకట్టుకుంది. అనంతరం 'పాడుతా తీయ గా' పేరుతో సినీసంగీత విభావరి కార్యక్రమం డాక్టర్ రాజారామన్న, రాధిక, కావ్యకన్న, అభినందన సభ్యులచే 'వనితా నీకు వందనం' పేరుతో నృత్యరూపకం, అష్టలక్ష్మి నృత్యం అద్భుతంగా సాగింది.

బడ్జెట్‌లో పెన్షనర్ల ఉద్యోగస్తుల ఊసే లేదు

సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ప్రతినిధులు

చిక్కడపల్లి, మార్చి 20 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పెన్షనర్లకు, ఉద్యోగులకు సంబంధించిన ఏ అంశం లేకపో వడం దురదృష్టకరమని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షు లు ఎ. రాజేంద్ర బాబు, ప్రధానకార్యదర్శి ఎం.వి. నర్సింగరావు, ఆర్థిక కార్యదర్శి బి.నర్సయ్య ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఇది పి.ఆర్.సి. సంవత్సరం, డి.ఎ.లు, డి.ఆర్.లు ఎన్నో బాకీ ఉన్న సంవత్సరమైనా కూడా బడ్జెట్లో పెన్షనర్ల, ఉద్యోగ స్తుల ఊసే లేకపోవడం శోచనీయమని తీవ్రంగా విమర్శించారు. గత ప్రభుత్వాల మాదిరిగానే ఆలోచనాధార కొనసాగిందని వారు విమర్శించారు. ప్రభుత్వం చేసే పనులను ప్రజల వద్దకు తీసుకువెళ్లి ప్రచార కార్యక్రమం నిర్వహించే పెన్షనర్ల మద్దతు పొందే విధంగా ప్రభుత్వం తన విధానం మార్చుకోవాలని వారు సూచించారు.

అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్‌కు వేతనాలు పెంచాలి

సమావేశంలో మాట్లాడుతున్న విజయలక్ష్మి

సైఫాబాద్, మార్చి 20 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభు త్వం ఐసిడిఎస్‌కి చాలి చాలని నిధులు కేటాయించి మహిళా, శిశు సంక్షేమ శాఖపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని ఆల్ ఇండియా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ఫెడరేషన్ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి బి.వి.విజయలక్ష్మి ఆరోపించారు. గురువారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐసిడిఎస్ ఏర్పాటు చేసి దేశంలో 50 ఏళ్ళు కావస్తున్నదని, మహిళా శిశు సంక్షేమం కోసం పనిచేస్తున్న అంగన్వాడీ వర్కర్స్ కష్టం, కృషి ఎంతో అమో ఘమని, బాలింత మరణాలు, శిశు మరణాలు రేటు తగ్గించి దేశం లో భారత భావి పౌరులను అందిస్తున్న చరిత్ర ఉందన్నారు. మహి ళా, శిశు సంక్షేమ శాఖకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని ఆమె కోరారు. అంగన్వాడీ టీచర్స్ కు, హెల్పర్స్‌కు ప్రభుత్వం చెల్లిస్తున్న వేతనాలు చాలా తక్కువని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 18 వేలకు వేతనం పెంచాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి సాయి ఈశ్వరి అధ్యక్షత వహించగా ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్, అసోసియేషన్ గౌరవ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.ప్రేమ్ పావని, నండూరి కరుణకుమారి, నరాటి ప్రసాద్, సీతామహాలక్ష్మి, సుమతి, సరస్వతి, మణి, అరుణ, భాగ్యలక్ష్మి, రమ, శాంత తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ,బిసి వర్గీకరణ బిల్లు ఆమోదంతో సంబరాలు

కారా 8న చౌరస్తాలో సిఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేస్తున్న కంటోన్మెంట్ కాంగ్రెస్ నేతలు ముప్పిడి మధుకర్, శ్యామ్‌సన్ రాజు తదితరులు

హఫీజ్‌పేట్ వార్డు కార్యాలయం వద్ద బీసీ,ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంతో సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నేతలు

కార్కానలో...

కంటోన్మెంట్,మార్చి 20 ప్రభాతవార్త: తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీ లో బిల్లు ప్రవేశపెట్టినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ కం టోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ ఆదేశాల మేరకు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముప్పిడి మధుకర్, శ్యామ్‌సన్ రాజుల ఆధ్వర్యంలో కార్కానలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు నాగినేని సరిత, ఇటుక గోపి, భాస్కర్, అశోక్, శ్రీకాంత్, రాజ్‌గోపాల్, సాయి, సిద్దు, సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లిలో...

శేరిలింగంపల్లి,మార్చి 20 ప్రభాతవార్త : కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వంతోనే అన్ని వర్గాలకు న్యాయం చేకూరుతుందని, ఎస్సీ వర్గీకరణ,బీసీ బిల్లుశాసనసభలో అమోదం సంతోషదాయ కమని శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి,గ్రే టర్ హైదరాబాద్ స్టాడింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు శాసనసభ,శాసనమండలిలో అమోదం,బీసీ రిజర్వేషన్ బిల్లు సైతం అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందటం,హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో జీహెచ్ఎం సీకి అభివృద్ధికి నిదులు కేటాయించిన సందర్భంగా శేరిలింగం పల్లి కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు సంబరలు జరుపుకున్నారు. పీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్‌గౌడ్ దిశనిర్దేశంలో,నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆదేశాల మేరకు హఫీజ్‌పేట్ వార్డు కార్యాలయంలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీదర్‌బాబు, దామోదర రాజనర్సింహా, పొన్నం ప్రభాకర్, గడ్డం ప్రసాద్, ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్,మేయర్ గద్వాల్ విజయలక్ష్మి చిత్రపటాలకు నియోజకవర్గ నాయకులు, డివిజన్ నాయకులు,కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు బాలింగ్ యాదగిరిగౌడ్,పూజారి,కనకమామిడి నరేందర్‌గౌడ్,సయ్యద్ సత్తార్, హుస్సేన్,సుదర్శన్,సయ్యద్ తహేర్ హుస్సేన్, జమీర్,శేరిలింగంపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లక్ష్మణ్, రవి, జంగయ్య ,బాబి,జోషెఫ్,రవి, సంజు,కమోజి,కనకారెడ్డి, జలీల్, వెంకటేశ్, మల్లేశ్, పాషా, శంకర్,యూనిస్, ప్రభుగౌడ్, ప్రవీణ్, వెంకటేశ్,దిలిప్, తిరుపతయ్య, ముజీబ్,నవీన్, యాద గిరి, మహిళలు శిరీష,శ్రావణి,ఆశ,నవమి,అమరావతి, రామ లక్ష్మణ్,మహాలక్ష్మి,రమాదేవి,అన్నపూర్ణ, చంద్రకళ, పర్వీన్, కృష్ణవేణి, రేణుక,రాధా,పుష్పలత,పల్లవి,రాములమ్మ, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదంపై

బేగంపేటలో ...

బేగంపేట మార్చి 20,ప్రభాతవార్త : బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదంపై కాంగ్రెస్ నాయకులు సంబురాలు చేసుకున్నారు. సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డా.కోట నీలిమ నాయకత్వంలో బీసీ రిజర్వేషన్లను 42శాతంకి పెం చాలనే తెలంగాణా ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణ యాన్ని కాంగ్రెస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు విశాల్ సుధాం,నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కటౌట్‌ను ఏర్పాటు చేసి పాలాభిషేకం చేసారు.ఈ కార్యక్రమంలో తస్లీం,చిరంజీవి,బబ్లూ,హనీఫ్,అడ్డూ,మునీర్‌ఖాన్,కృష్ణ,జగ దీష్,దేవేందర్,జులేఖ,కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ లో

నాచారం, మార్చి 20 ప్రభాతవార్త : మల్లాపూర్ 5వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీలకు లకు 42 రిజర్వేషన్ బిల్లును ఆమోదం పొందడం,ఎస్సీలకు రిజర్వేషన్ బల్లు ఆమోదం పొందిన సందర్భంగా కాంగ్రేస్ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల

బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదంపై సంబురాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.

జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి

పరమేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా జోతి రావు పూలె, బాబు జగజీవన్ రామ్, అంబేద్కర్ గారి విగ్రహాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం లో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నా యకులు, కాలనీ కాంగ్రెస్ నాయకులు మహిళా నాయకురా లు, మైనార్టీ యాత్ కాంగ్రెస్ ఎన్ఎస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశాం
- గండిపేట ఎంఇఓ విజయ్ కుమార్

నార్సింగి, మార్చి 20 ప్రభాతవార్త : గండిపేట మండలం లో పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశామని ఎంఇఓ విజయ్ కుమార్ తెలిపారు. మండల పరిధిలో 11.కేంద్రా లలో పరీక్షల నిర్వాహణకు ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. నార్సింగి బాలికల గురుకుల పాఠశాలలో 300, మణికొండ తానిషానగర్‌లో ఉన్న లోటస్ స్కూల్‌లో 244, మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 170, బి.సెంటర్‌లో 163, పుప్పాలగూడలోని త్రివేణి స్కూల్‌లో 231, నార్సిం గి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో 250, హైదర్షాకోట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 250, హైదర్షాకోట్‌లోని భవాని మాడల్ స్కూల్‌లో 249, గౌతమి మాడల్ స్కూల్ లో 246, ఎస్ఎంపి మాడల్ స్కూల్‌లో 224. మొత్తం 11.సెంటర్లలో కలిపి 2,562.మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాస్తున్నారని వివరించారు. అన్ని సెంటర్ల వద్ద 144.సెక్షన్ అమలులో ఉంటుందని, ప్రశాంత వాతావ రణంలో పరీక్షలు నిర్వహించేందుకు పకడ్బంధీ ఏర్పాట్లు చేశామన్నారు. మంచినీటి వసతి, మరుగుదొడ్లు అన్ని సదు పాయాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు పరీక్షా సమ యానికి 20.నిమిషాల ముందే చేరుకోవాలని, ఆందోళన పడకుండా, ప్రశ్నాపత్రాన్ని క్షుణ్ణంగా చదివిన తరువాత జవాబులు రాయాలని ఎంఇఓ విజయ్ కుమార్ తెలిపారు

బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా మామిడి కృష్ణ

నియామక పత్రాన్ని అందుకుంటున్న పాతబస్తీకి చెందిన సీనియర్ బిజెపి నాయకులు మామిడి కృష్ణ

చార్మినార్,మార్చి 20 ప్రభాతవార్త : పాతబస్తీకి చెందిన సీనియర్ బిజెపి నాయకులు మామిడి కృష్ణ చాంద్రాయణ గుట్ట నియోజకవర్గం నుంచి బిజెపి తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా నియమితులయ్యారు.తనపై నమ్మకం ఉంచి బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా నియమించి నందుకు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి బండారు శృతి,తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఎడ్ల పండరినాథ్‌కు మామిడి కృష్ణ ధన్యవాదాలు తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత దేశం అన్ని రంగాలలోను ఎంతోగానో పురోగతిని సాధించిందని,పాతనగరంలో బిజెపి పటిష్టత కోసం అ న్ని విధాల కృషి చేస్తానని తెలియజేశారు.పలువురు బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

కార్యక్రమంలో పాల్గొన్న పాతబస్తీ చార్మినార్,యాకుత్‌పుర నియోజకవర్గాల కాంగ్రెస్ నాయకులు

చార్మినార్,మార్చి 20 ప్రభాతవార్త : రాష్ట్ర అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బిసి రిజర్వేషన్ బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించిన సందర్భంగా చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ముజీబుల్లా షరీఫ్,యాకుత్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కె.రవిరాజ్ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకు లు,కార్యకర్తలు కలిసి గౌలిపుర చౌరస్తా వద్ద సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,టిపిసిసి అధ్యక్షులు ఎం.మహేష్ కుమార్ గౌడ్‌తో ఉన్న చిత్ర పటాని కి పాలాభిషేకం చేశారు.అనంతరం టపాసులను కాల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాతబస్తీకి చెందిన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతో నే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపా రు.బిసి రిజర్వేషన్ బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించి నందుకు పాతబస్తీ కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్,టిపిసిసి అధ్యక్షులు ఎం.మహేష్ కుమార్ గౌడ్‌లకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి అల్లం భాస్కర్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణ కుమార్,రాజు యాదవ్,మామిడాల శ్రీనివాస్,అల్లం రాకేష్,డల్లు శివ,చందు,శశి యాదవ్,ఫేరోజ్,సురేష్ గౌడ్, అస్లాం,అబ్దుల్ జానీ,కృష్ణ,మల్లిఖార్జున్,పవన్ యాదవ్, లడ్డూ పటేల్,కార్తీక్,దినేష్,చిన్న పాల్గొన్నారు.

నూతన ఓటర్ లిస్టు సమస్యలపై సమావేశం

చిక్కడపల్లి, మార్చి 20 ప్రభాతవార్త: జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఇలంబర్తి డిప్యూటీ కమిషనర్ మంగతాయారు నేతృత్వంలో గురువారం నిర్వహించిన నూత న ఓటర్ లిస్టు పోలింగ్ బూతులు తదితర సమస్యలపై జరిగి న వివిధ రాజకీయ పార్టీల సమావేశంలో ముషీరాబాద్ నియో జకవర్గం బిఆర్ఎస్ పార్టీ తరఫున ఆ పార్టీ సీనియర్ నేత ముఠా నరేశ్ నేతృత్వంలో ప్రతినిధి బృందం సమావేశంలలో పాల్గొన్నారు.

దారికి అడ్డంగా ఏర్పాటు చేస్తున్న విగ్రహాలను వెంటనే తొలగించాలి

ఇందిరా పార్కులో కొత్తగా పెట్టిన గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న బీజేపీ నేతలు

ముషీరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:

ఇందిరాపార్కులో దారికి అడ్డంగా ఏర్పాటుచేస్తున్న విగ్రహాలను తక్షణమే తొలగించాలని బీజేపీ నేతలు, ఇంది రాపార్కు వాకర్స్ సభ్యులు డిమాండ్ చేశారు. గురువారం ఇందిరాపార్కులో ప్రధాన ద్వారంలో ఏర్పాటుచేసిన విగ్రహాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరాపార్కులో వాకర్స్, సందర్శకులు వెళ్లే దారిలో భారీ విగ్రహాలు ఏర్పాటుచేయటం వల్ల నిత్యం ఇబ్బందులు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇందిరాపార్కుకు నిత్యం వేలాది మంది సందర్శకుల పార్కుకు వచ్చి వెళ్తూ ఉంటారని, వారిలో వృద్ధులు కూడా అనేక మంది ఉంటూ ఉంటారు కాబట్టి తక్షణమే దారికి అడ్డంగా ఉన్న విగ్రహాలను తొలగించాలని, లేనిపక్షం పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్ మంలో బీజేపీ రాష్ట్ర నాయకులు జి.వెంకటేష్, నగర నాయకులు ఎం.సి.మహేందర్‌బాబు, ఇందిరాపార్కు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్‌ముదిరాజ్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ప్రభాకర్ యాదవ్, తిరుప తిరెడ్డి, ఆర్.కే.శ్రీనివాస్‌ముదిరాజ్, కవాడిగూడ డివిజన్ బీజేపీ అధ్యక్షులు సలంద్రి దిలీప్‌యాదవ్, ప్రధాన కార్య దర్శులు ఎ.ప్రభాకర్ గంగపుత్ర, కేశవరాజు, నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

మెట్రోలో బెట్టింగ్ అడ్వర్టైజ్‌మెంట్లు తొలగింపు : ఎన్వీఎస్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త

బెట్టింగ్ అడ్వర్టైజ్‌మెంట్‌లపై మెట్రో ఎండి ఎన్వీఎస్‌రెడ్డి స్పందించారు. కొన్ని మెట్రో రైళ్లపై బెట్టింగ్ కు సంబంధించిన వాణిజ్య ప్రకటనలు ఉన్నాయన్న అంశం నా దృష్టికి వచ్చిందని తెలిపారు. బెట్టింగ్ ప్రకట నలను తక్షణమే తీసివేయాలని ఎల్‌అండ్‌టి, సంబంధిత అడ్వర్టైజ్‌మెంట్ ఏజెన్సీలను ఆదేశించారు.గురువారం రాత్రిలోగా అటువంటి ప్రకటనలను పూర్తిగా తీసివేస్తారని ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు.

నమ్మించి మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోండి
-పోలీసులకు బాధితురాలు విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 20,ప్రభాతవార్త: కట్టుకున్న భార్యను ఒప్పించి తనను సైతం పెండ్లి చేసుకుంటానని నమ్మించి, తన లైంగిక అవసరాలు తీర్చుకున్న ఓ వ్యక్తి తనను దారు ణంగా మోసం చేశాడని నగరానికి చెందిన బాధితురాలు సునీత వాపోయింది. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువా రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లా డుతూ.. మహారాష్ట్రకు చెందిన తాను డబ్బులు సంపాదించి తన కాళ్లపై తాను నిలబడాలని, ఆమెరికాకు వెళ్లి స్థిరపడా లని కలలు కని హైదరాబాద్‌కు వచ్చి ఇక్కడే పని చేసుకుం టూ జీవిస్తున్నానన్నారు. 2023లో ఓ స్నేహితుడి ద్వారా నితిన్ అనేవ్యక్తి పరిచయమై తనను ప్రేమిస్తున్నానని, పెండ్లి చేసుకుంటానని వెంటపడ్డాడన్నారు. తన బలహీ నతలను ఆసరా చేసుకొని సహజీవనం చేద్దామని, తరువా త పెండ్లి చేసుకొని యూఎస్‌కు తీసుకెళ్తానని నమ్మబలికాడ న్నారు. కాని అప్పటికే అతనికి పెండ్లయి ఇద్దరు పిల్లలు ఉన్నారన్న విషయం తెలిసిందని దీంతో ఆవిషయాన్ని అతని దృష్టికి తీసుకెళ్లగా, భార్యను ఒప్పించి తనను కూడా పెండ్లి చేసుకుంటానన్నాడని తెలిపాడన్నారు. రెండు సార్లు తనను గర్భవతిని చేసి అమీర్‌పేట్, బంజారాహిల్స్‌లోని ప్రైవేట్ హాస్పిటళ్లలో అబార్షన్ చేయించి పెండ్లి ప్రస్తావన తెచ్చినప్పుడల్లా దాటవేస్తూ వచ్చాడని, దీంతో నిలదీయగా తనతో గొడవకు దిగాడన్నారు. అంతేకాకుండా అతనికి సంబంధించిన హవాలా వ్యవహారం వివరాలు తన వద్ద ఉన్నాయని, ఆ విషయాన్ని బయటపెడుతానంటే తనను కొట్టి ఫోన్‌ను పగులగొట్టాడన్నారు. దీంతో మార్చి 3న గచ్చిబౌలి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయినా ఇప్పటి వరకు పోలీసులు ఎలాంటి విచారణ చేపట్టి సదరు వ్యక్తిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. తనను మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని కోరారు.

జిహెచ్ఎంసికి రూ.3,101.21కోట్ల కేటాయింపు హర్షణీయం: జగదీశ్వర్‌గౌడ్

శేరిలింగంపల్లి,మార్చి 20 ప్రభాతవార్త

మహానగర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందనేందు కు బడ్జెట్‌లో జీహెచ్ఎంసీకి 3,101.21 కోట్లు కేటాయించడమే ప్రత్యక్ష నిదర్శనమని గ్రేటర్ హైదరాబాద్ స్టాడింగ్ కమిటీ సభ్యులు,శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి నిదులు కెటాయించిన సందర్భంగా సీయం రేవం త్‌రెడ్డి,డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క,రాష్ట్రమంత్రులు దుద్దిళ్ల శ్రీదర్‌బాబు, దామోదర రాజనర్సింహా, పొన్నం ప్రభాకర్, గడ్డం ప్రసాద్, బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్; మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి చిత్రపటానిని నియోజకవర్గ నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాజధాని నగరం హైదరాబాద్‌కు నిదుల వరద పారించటం హర్షదాయమని అన్నారు. హైదారబాద్ రైజింగ్ పేరిట ఇక్కడ ప్రపంచ స్థాయి ప్రమణాలు కల్పించాలని భావిస్తోన్న రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో అదే స్థాయిలో నిధులు కేటాయించిందని తెలిపారు. గ్రేటర్‌లో మౌళిక సదుపాయాల కల్పన,అభివృద్ధిలో కీలకమైన జీహెచ్ఎం సీపై సర్కారు ప్రత్యేక దృష్టిపెట్టి 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో జీహెచ్ఎంసీకి 3,101.21 కోట్ల రూపాయలు కెటాయించటం, ఇందులో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ ప్రజల ఉచిత తాగున

న్యాయవాదుల రక్షణకు అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావాలి

తెలంగాణ న్యాయవాదుల సురక్షా సమితి నాయకుల డిమాండ్

దీక్షనుద్దేసించి ప్రసంగిస్తున్న తెలంగాణ న్యాయవాదుల సురక్షా సమితి నాయకులు

ధర్నాచౌక్, మార్చి 20, ప్రభాతవార్త: న్యాయవాదుల రక్షణకై అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను తీసుకురావాలని తెలంగాణ న్యాయవాదుల సురక్షా సమితి అధ్యక్షులు అశోక్, ప్రధాన కార్యదర్శి అహ్మద్‌పాషా, ఉపాధ్యక్షులు ఏ.సత్యనారాయణలు డిమాండ్ చేశారు. గురువారం ఇందిరా పార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ న్యాయవాదుల సురక్షా సమితి ఆధ్వర్యంలో తెలంగాణ న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈ దీక్షనుద్దేసించి వారు మాట్లాడుతూ ఇటీవల న్యాయవాదులపై దాడులు పెరిగిపోయాయని, వీటిని అరికట్టాలంటే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ తరహాలో న్యాయవాదులకు ప్రత్యేక రక్షణా చట్టం తీసుకురావాలని కోరారు. న్యాయవాదులకు నష్టం కలిగిస్తున్న 35 బీఎన్ఎస్ఎస్‌ను రద్దు చేయాలని, ఆంధ్ర, తమిళనాడు, కేరళ తరహాలో జూనియర్ అడ్వకేట్స్‌కు కనీసం ఐదు సంవత్సరాల పాటు నెలకు ఐదు వేల రూపాయల స్టైఫండ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరిగిపోయిన వైద్య ఖర్చుల దృష్ట్యా ఆరోగ్యభీమా కార్డుల పరిమితి రెండు లక్షల నుండి పది లక్షలకు పెంచాలని, సొంత ఇల్లు లేని న్యాయవాదులకు ఇంటి స్థలాలు లేదా డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని కోరారు. ఈ దీక్షా కార్యక్రమంలో న్యాయవాదులు ఈ. సతీష్‌కుమార్, హైకోర్ట్ అడ్వకేట్ వివేకానంద పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి: చైర్మన్ లల్లూ

తుకారాంగేట్ పహాడి హన్‌మాన్ దేవాలయంలో అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్న ఆలయ చైర్మన్ మేకల లక్ష్మణ్ ప్రసాద్, దాతలు దేవేందర్, శకుంతల,ఆదం భరత్ తదితరులు

అడ్డగుట్ట,మార్చి 20 ప్రభాతవార్త: 150 సంవత్సరాల చరిత్ర కలిగిన పహాడి హన్‌మాన్ దేవాలయం అభివృద్ధికి దాతలు ముందుకు వస్తే ఆలయాలు మరింత అభివృద్ధి చెందుతాయని తుకారాంగేట్ శ్రీపహాడి హన్‌మాన్ దేవాలయం చైర్మన్ మేకల లక్ష్మణ్ ప్రసాద్ (లల్లూ) తెలిపారు. తుకారాంగేట్‌లోని పహాడి హన్‌మాన్ దేవాలయం నిర్మాణానికి వ్యాపార వేత్తలు దేవేందర్, జి.పి.శకుంతల, రాజేశ్‌ల సహకారంతో ఆలయ ప్రాంగణంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. గురువారం వారు అభివృద్ధి పనులను పర్యవేక్షించి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ధర్మకర్తలు లలిత్, కరణం విష్ణు, విఠల్, సంతోష్, ఎల్.మూర్తి, అడ్వైజర్, ఆదం భరత్ పాల్గొన్నారు.

విఎన్ఆర్ విజేఐఈటీలో ముగిసిన సాంస్కృతికోత్సవం సిన్టిలేషన్ 25

నిజాంపేట్, మార్చి 20, ప్రభాతవార్త

ప్రగతినగర్లోని విఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రాంగణంలో సిన్టిలేషన్స్ 25 గురువారం విజయవంతంగా ముగిసింది. రెండు రోజుల పాటు ఆటపాటలతో, సంప్రదాయ వస్త్రధారణతో, వివిధ కళారీతుల ప్రదర్శనలతో సందడిగా సాగిన "సిన్టిలేషన్స్ 25"లో భాగంగా ప్రముఖ చలనచిత్ర నేపథ్యగాయకుడు కార్తీక్ తన గాత్రంతో వేల మంది శ్రోతలను ఉర్రూలతలూగించారు. కళాశాలకి విద్యార్థి అయిన గాయకుడు సాయి వల్లభని కూడా తనతో గొంతు కలపమని ఆహ్వానించటమే కాక శ్రోతలందరితోనూ ఎన్నో హిట్ పాటలకి బృందగానం కూడా చేయించి సమ్మోహనపరిచారు. సిన్టిలేషన్ 25లో భాగంగా "మ్యాడ్ స్క్వేర్" చిత్రబృందం విద్యార్థుల సందడి నడుమ తమ చిత్రానికి ప్రచారం కల్పించారు. కళాశాల విద్యార్థి కూటములు "క్రెసెండో" తమ సంగీతకార్యక్రమంతోనూ, "విజెథియెట్రో" తమ లఘుచిత్రాల ప్రదర్శనతోనూ, "డ్రమాట్రిక్స్" సామాజికస్పృహ నేపథ్యంలో లఘునాటికతోనూ ప్రేక్షకులను అలరించారు.

కమిషనర్ ఆధ్వర్యంలో తైబజార్ బహిరంగ వేలం..

నిజాంపేట్, మార్చి 20, ప్రభాతవార్త

నిజాంపేట్ నగర పాలక సంస్థ పరిధి ప్రగతినగర్, నిజాంపేట్, బాచుపల్లి రోజువారి, వారాంతపు మార్కెట్లు తైబజారు కమీషనర్ ఆధ్వర్యంలో సర్కారీ వారి పాట రూ.19,50,000లు నిర్ణయిస్తూ ఈ నెల 27వ తేదీన ఉదయం 11.30గంటలకు బహిరంగ వేలం వేయనున్నారు. వేలములో తైబజార్ హక్కులు పొందినవారు 50శాతం డబ్బును, 6 చెల్లుబాటు అయ్యే చెక్కులను, 7 రోజులలో నగర పాలక సంస్థకు జమచేసి అగ్రిమెంట్ చేసుకోవాలని తెలిపారు. ప్రతి నెల 5వ తేదీలోపు సూచించిన నెలవారి వాయిదా చెల్లించాలన్నారు. ఆసక్తి గలవారు మున్సిపల్ కార్యాలయం నందు రూ.3000 నగదు చెల్లించి గాని, లేదా కమీషనర్ నిజాంపేట్ నగర పాలక సంస్థ హైదరాబాద్ నందు చెలుల్బాటు అయ్యే డీమాండ్ డ్రాఫ్టు సమర్పించాలన్నారు. నియమనిబంధనలతో కూడిన దరఖాస్తును గురువారం ఉదయం 10.30గంటల నుండి కార్యాలయంలో పొందవచ్చని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తును డిపాజిట్ రూ.3,00,000ల డీడీతో పాటు ఈనెల 26వ తేదీ సాయంత్రం 5గంటలలోపు కార్యలయంలో సమర్పించాలని సూచించారు. ఏదైనా సమాచారం కావాలంటే కార్యాలయ సమయంలో పన్నుల విభాగామునందు సంప్రదించాలని తెలిపారు.

దోమలగూడ హనుమాన్ దేవాలయ హుండీ లెక్కింపు

హనుమాన్ దేవాలయంలో హుండీ డబ్బులు లెక్కిస్తున్న భక్తులు

ముషీరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త: దోమలగూడ హనుమాన్ దేవాలయ హుండీ లెక్కింపు కార్యక్రమం దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ సురేఖ, ఈవో దేవనాథంల సమక్షంలో భక్తులచే నిర్వహించారు. గురువారం ఉదయం ఆలయంలో దాదాపు రెండు గంటల పాటు కొనసాగిన హుండీ లెక్కింపు ద్వారా దేవాలయానికి లక్షా 42వేల రూపాయల ఆదాయం వచ్చినట్లు వారు వెల్లడించారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి హుండీ లెక్కింపు కార్యక్రమం జరుగుతుందని వారు తెలిపారు. దేవాలయ మాజీ ఛైర్మన్ రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ హుండీ ద్వారా వచ్చిన ఆదాయాన్ని దేవాలయ బ్యాంకుఖాతాలో డిపాజిట్ చేసి, దేవాలయ అభివృద్ధికి, రాబోయే శ్రీరామనవమి, హనుమాన్ జన్మదినం వంటి పండుగలకు ఖర్చు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అల్లం ప్రభు, మహేందర్, శేషాద్రి, భక్తులు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్, పరిమళకుమార్, కే.ఆర్.కే.ప్రసాద్, పరమేశ్వర్, వెంకట్‌రెడ్డి, సాయి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ ఫలాలు అందితేనే బడుగుల అభివృద్ధి : ఉస్మాన్ బిన్

మెహిదీపట్నం, మార్చి 20, ప్రభాతవార్త : బడుగు, బలహీన వర్గాల ప్రజలకు రిజర్వేషన్ ఫలాలు అందితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఇన్ చార్జ్ ఉస్మాన్ బిన్ మహమ్మద్ అల్ హాజ్రీ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు రిజర్వేషన్ ఫలాలు అందాలనే ఉద్దేశంతో నేనేడు బీ.సీలకు 42 రిజర్వేషన్ ను, ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగిందన్నారు. రెండు బిల్లులను ఆమోదించడంతో గురువారం గుడిమల్కాపూర్ లక్ష్మీ నగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు బిజ్జా దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమానికి ఉస్మాన్ బీన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ...బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. వారి అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్న ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటూ బీసీలకు 42 రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించడం హర్షనీయమన్నారు.

గుడిమల్కాపూర్ లక్ష్మీ నగర్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పి. శ్రీనివాస్, వినోద్ చోలే, రవీందర్, ఆకుల చంద్రశేఖర్, చంటిబాబు, పరమానందం, రాజు, మామిడి మాధవి, హేమలత, యూత్ కాంగ్రెస్ నాయకులు సంతోష్ గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

42శాతం బిసి రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలి

హైదరాబాద్, మార్చి 20,ప్రభాతవార్త: రాష్ట్రంలో జరిగిన కులగణన లెక్కల ఆధారంగా బీసీలకు స్థానిక సంస్థల తో పాటు విద్యా ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారామ్ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో వివిధ కుల సంఘాలు, బీసీ సంఘాలతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా..9వ షెడ్యూల్ పేరుతో కేంద్రంపైకి నెట్టడం బీసీలను మోసం చేయడమేనని రాజారాం యాదవ్ ఆరోపించారు. న్యాయ సమీక్ష పేరుతో సుప్రీంకోర్టు 42 శాతం రిజర్వేషన్లను కొట్టివేస్తే చేతులు దులుపు కోవచ్చని.. రేవంత్ రెడ్డి చూస్తున్నారని విమర్శించారు. 2007లో వచ్చిన ఐ.ఆర్.కొల్హార్ వర్సెస్ తమిళనాడు రాష్ట్రం కేసును ఈ సందర్భంగా ప్రస్తావించారు. కేవలం బీసీ వర్గాలను మరోసారి మోసగించేందుకే 9వ షెడ్యూల్ పేరుతో కొత్త డ్రామాకు తెరతీసారని అన్నారు. 2023 లో బీహార్ రాష్ట్రంలో నితీష్ ప్రభుత్వం కులగణనను జరిపి 63.33 శాతం బీసీల లెక్కలు తేల్చి..రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయగా..రామచంద్రరావు కమిషన్ వేసి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు బీసీలకు 44 శాతం రిజర్వేషన్లు అమలు పరిచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రిజర్వేషన్ల అమలు విషయంలో నితీష్ కుమార్, ఎన్టీ రామారావు లను ఆదర్శంగా తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించారు. 29వ జీవో తెచ్చి బీసీ విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన

సమావేశంలో మాట్లాడుతున్న రాజారాం యాదవ్, సిద్దేశ్వర్, దత్తాత్రేయ తదితరులు

రేవంత్ రెడ్డి.. రాబోయే ఉద్యోగ నోటిఫికేషన్లలో 42 శాతం రిజర్వేషన్లు అమలు పరిచి తన పాపాలను ప్రాయశ్చిత్తం చేసుకోవాలని అన్నారు. బీసీల పట్ల ముఖ్యమంత్రికి ఏమాత్రం బాధ్యత ఉన్న వెంటనే 42 శాతం రిజర్వేషన్లు అమలు పరచాలని బిసి హిందూ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన మీ ప్రకారం కట్టుబడి ఉండకపోతే మరోసారి ఆమరణ దీక్షకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ అడ్వకేట్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు లోడంగి గోవర్ధన్ యాదవ్, బీసీ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర నాయకుడు మేకల కృష్ణ, బీసీ ఆజాదీ సంగ్ దేశగాని మహేష్ గౌడ్, అంబేద్కర్ ఆజాది సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంగర నరహరి, ఓయూ జేఏసీ అధ్యక్షుడు డాక్టర్ ఎలిచాల దత్తాత్రేయ, విద్యార్థి నిరుద్యోగ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కొంపల్లి రాజు, ఓయూ జేఏసీ నాయకుడు జక్కుల మధు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ప్రాణాలు కాపాడేందుకు రక్తదానం చేయాలి : బానుక నర్మద

6వ వార్డు ఏడబ్ల్యుహెచ్‌ఓలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన బానుక నర్మద మల్లికార్జున్ తదితరులు

కంటోన్మెంట్,మార్చి 20 ప్రభాతవార్త: ప్రాణాపాయ స్థితిలో ఉన్న ప్రజల ప్రాణాలు కాపాడేందుకు రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ తెలిపారు. ఎంపీ ఈటెల రాజేందర్ జన్మదినాన్ని పురస్కరించుకొని 6వ వార్డు ఏడబ్ల్యుహెచ్‌ఓ కాలనీలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. అదే విధంగా సికింద్రాబాద్ జూబ్లీ బస్టేషన్ వద్ద, బొల్లారంలోని కంటోన్మెంట్ ఆసుపత్రిలో పేదలకు, రోగులకు, పండ్లు,బ్రెడ్లు, బటర్ మిల్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బి.ఎన్. శ్రీనివాస్, అజయ్ గౌడ్, కిరణ్,ధనుంజయ చారి తదితరులు పాల్గొన్నారు.

టిబి బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

టీబి బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ తదితరులు

అడ్డగుట్ట,మార్చి 20 ప్రభాతవార్త: టీబీ డేను పురస్కరించుకొని గురువారం టకారబస్తీలోని గురువారం సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీబి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌజన్య, సూపర్‌వైజర్లు సి.వి.ఎన్.రాజు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

అడ్డగుట్టలో : జూప ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం అడ్డగుట్టలోని ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా 9వ తరగతి విద్యార్థులకు టీబి వ్యాధిపై వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ పోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ మా స్టర్లు భరద్వాజా, టీబి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌజన్య, సూపర్‌వైజర్లులు పాల్గొన్నారు.

మండేఎండలు వెంటాడుతున్నా తప్పని నిత్య జీవనపోరాటం



మండుంటెండలో కూరగాయల మహిళ వ్యాపారులు డిసిఎం వ్యాన్‌పై ప్రయాణిస్తున్న దృశ్యం

నిమ్స్ అభివృద్ధిలో ప్రభుత్వ భాగస్వామ్యం కీలకం

పంజగుట్ట, మార్చి 20 (ప్రభాతవార్త): పేదల కార్పొరేట్ ఆస్పత్రిగా పేరున్న నిమ్స్ ఆస్పత్రి అభివృద్ధిలో ప్రభుత్వ భాగస్వామ్యం ఎంతో ఉందని ఆస్పత్రి డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప అన్నారు. శాసనసభలో ప్రవేశ పెట్టిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో ఆస్పత్రికి ప్రాధన్యత ఇవ్వడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఆస్పత్రి అందిస్తున్న సేవలను దృష్టిలో పెట్టుకొని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా నిమ్స్ కు 402.73 కోట్లు కేటాయించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్యులు, ఉద్యోగులు శక్తివంచన లేకుండా నిరంతరం శ్రమిస్తున్నారు. కార్పొరేట్ ఆస్పత్రులకు భిన్నంగా ఎప్పటికప్పుడు ఆధునిక పరికరాలను కొనుగోలు చేస్తూ సేవల్ని విస్తరించడంతో పాటు వేగంగా వైద్యం అందేలా చేస్తున్నాము. ఆస్పత్రి ఛైర్మన్ గా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి, వైస్ ప్రెసిడెంట్ గా వ్యవహరిస్తున్న వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా కూడా ఆస్పత్రి అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ చూపుతున్నారని, ముందు ముందు ఆస్పత్రి సేవలు మరింత మంది పేదలకు అందించేందుకు ప్రత్యేక కార్యచరణ చేస్తున్నట్లు డైరెక్టర్ పేర్కొన్నారు. **బడ్జెట్‌లో కేటాయింపు ఇలా.. ..** వేతనాలు ఇరత ప్రోత్సాహకాలు- 316.93 (292.93+24.00)అత్యవసర పరికరాలకు -16.50 సహాయక గ్రాంట్ 11.40..బి పి ల్ -7.90నిమ్స్ విస్తరణకు = 50.00

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

EE-Div 16/EE/Divn.16/(SBZ)/GHMC

నిట్ నెం: 52/Cir-16/Engg-Div-16/SBZ/GHMC/2025, తేది: 19.03.2025. పని పేరు: సివిల్ పనులు, GHMC, సికింద్రాబాద్ జోన్, అంబర్‌పేట సర్కిల్-16లో. టెండర్ సొమ్ము రూ.418.30 లక్షలు. క్ర.సం.1 నుంచి 16. ప్రారంభ తేది: 21.03.2025 మ.3.00 గం. నుండి. బిడ్ స్వీకరణకు చివరి తేది, సమయం: 28.03.2025 మ.3.00 గం.వద్ద. సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అధికారి: శ్రీమతి D. అనాంత, డివిజన్-16, అంబర్‌పేట, సర్కిల్-16, సికింద్రాబాద్ జోన్, GHMC, సెల్: 6309919062/9963550657. EE చిరునామా: Div-16, SBZ, GHMC, ఆఫీస్, GHMC. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, Div-16-SBZ-GHMC
DIPR.No.11799-PP/CL/Advt/1/2024-25, తేది: 20.03.2025

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT JUDGE, RANGAREDDY DISTRICT, AT L.B. NAGAR
O.S. NO. 524 OF 2021

BETWEEN:
Mr. Mohammed Abdul Mateen &Anr. ... Plaintiffs
AND
Mr. V.T Vijay Kumar & 67 Others ... Respondents

NOTICE

To:
D.1-Mr. V.T Vijay Kumar S/o Sri. V. Tulsiram Aged about 52 years, Occ: Business, R/o H. No. 7-4-121, Gaganpahad Village, Rajendra-nagar Mandal, Ranga Reddy District.
D.6-Mrs. P. Sangeetha W/o P.M Raju, Aged about 41 years, Occ: Housewife, R/o H. No. 3-5-68/216, Shiva Nagar Colony, Rajendra Nagar, Attapur, Hyderguda, Ranga Reddy District.
D.8-Mr. L. Sagar S/o L. Narsingh, Aged about 23 years, Occ: Business, R/o H. No. 4-7-155/39/1, Attapur, Panduranga Nagar, Rajendranagar, Ranga Reddy District-500048.
D.12-Polam Sandeep Reddy S/o P. Narayana Reddy, Aged about 35 years, Occ: Business, R/o H. No. 8-5-132/33, near Durga Matha Temple, Mailardevpally, Durga Nagar Colony, Pallecheru, Keshogiri, Rajendranagar, Ranga Reddy District- 500005.
D.15-Mrs. Mamuduru Sailaja W/o Mamuduru Jawahar Srinivas Aged about 43 years, Occ: Housewife, R/o Flat No. 104, Sree Lakshmi Apartments, Mothi Nagar, Hyderabad- 500018.
D.17-Mr. Giri Sambhaji S/o Giri Motigeer, Aged about 38 years, Occ: Business, R/o H. No. 4-32/41/7/1, Kamala Prasanna Nagar, Kukatpally, Hyderabad- 500072.
D.23-Gannoju Raghunandana Chary S/o Gannoju Balakishta Chary, Aged about 37 years, Occ: Business, R/o H. No. 8-7-50, Padmashalipura, Mailardevpally, Rajendra-nagar, Ranga Reddy District- 500005.
D.35-Jija Bai W/o Raj Kumar, Aged about 33 years, Occ: Housewife, R/o H. No. 13-2-267/6/8, Rahimpura, Shivalal Nagar, Asifnagar, Hyderabad- 500008.
D.43-Shekhapure Bharat S/o Ankosh, Aged about 32 years, Occ: Business, R/o H. No. 15-4-219, Osman Shahi, Gowliguda Chaman, Begum Bazar, Hyderabad-500 012
D.56-G. Kalpana W/o G. Raj Gopal, Aged about 48 years, Occ: Household, R/o H. No. 13-2-381/11/A, Rahimpura, Puranapool, Asif Nagar, Hyderabad.
D.59-K. Sridevi W/o Katekar Nirvathi, Aged about 32 years, Occ: Housewife, R/o H. No. 14-5-314, Shainath Gunj, Nampally, Begum Bazar, Hyderabad- 500012.
D.66-Mr. P. Nagaraju S/o Late P. Subba Rao, Aged about 38 years, Occ: Business, R/o H. No. 19-5-83/6/20/A, N.M Guda, Kishan Bagh, Bahadurpura, Hyderabad.

1. The plaintiff filed O.S 521 before the Hon'ble III Additional District Judge, at Ranga Reddy District, At L.B. Nagar, seeking to pass a decree by directing recovery of possession of the suit schedule property-D-1 to D-20i.eland admeasuring 85.5 Sq yards in Plot No. 4 in Sy. No. 185 (part),that land admeasuring 70 Sq yards in Plot No. 22 in Sy. No. 185 (part), land admeasuring 70 Sq yards in Plot No. 29 in Sy. No. 185 (part), land admeasuring 70 Sq yards in Plot No. 38 in Sy. No. 185 (part) , land admeasuring 75 Sq yards in Plot No. 45 in Sy. No. 185 (part) , land admeasuring 75 Sq yards in Plot No. 68 in Sy. No. 185 (part) , land admeasuring 195 Sq yards in Plot No. 72 in Sy. No. 185 (part), land admeasuring 200 Sq yards in Plot No. 73 in Sy. No. 185 (part), land admeasuring 200 Sq yards in Plot No. 74 in Sy. No. 185 (part), land admeasuring 75 Sq yards in Plot No. 75 in Sy. No. 185 (part), land admeasuring 75 Sq yards in Plot No. 100 in Sy. No. 185 (part) , land admeasuring 75 Sq yards in Plot No. 107 in Sy. No. 185 (part) ,land admeasuring 75 Sq yards in Plot No. 132 in Sy. No. 185 (part), land admeasuring 75 Sq yards in Plot No. 139 in Sy. No. 185 (part) , land admeasuring 75 Sq yards in Plot No. 179 in Sy. No. 185 (part) , land admeasuring 82 Sq yards in Plot No. 193 in Sy. No. 185 (part) , land admeasuring 82 Sq yards in Plot No. 194 in Sy. No. 185 (part), land admeasuring 82 Sq yards in Plot No. 195 in Sy. No. 185 (part) , land admeasuring 82 Sq yards in Plot No. 196 in Sy. No. 185 (part) and land admeasuring 62 Sq yards in Plot No. 197 in Sy. No. 185 (part) from the Defendants No. 1-63 & 68 and restoration of the same to the plaintiffs and consequently directing the defendants No. 1-63 and 68 o pay mense profits to the plaintiffs from the date of filing of this suit till the date of recovery of possession of the suit schedule property C-1 to C-12 i.e land admeasuring 300 Sq Yards in Plot No. 14 (part) in Sy. No. 184/2, land admeasuring 240 Sq yards in Plot No.15 in Sy. No. 184/2, land admeasuring 10 Sq yards in Plot No. 55 in Sy. No. 184/2, land admeasuring 172 Sq yards in Plot No. 56 in Sy. No. 184/2, land admeasuring 180 Sq yards in Plot No. 57 in Sy. No. 184/2, land admeasuring 75 Sq yards in Plot No. 86 in Sy. No. 184/2, land admeasuring 98 Sq yards in Plot No. 87 in Sy. No. 184/2, land admeasuring 144 Sq yards in Plot No. 88 in Sy. No. 184/2, land admeasuring 36 Sq yards in Plot No. 89 in Sy. No. 184/2, land admeasuring 180 Sq yards in Plot No. 119 in Sy. No. 184/2, land admeasuring 180 Sq yards in Plot No. 120 in Sy. No. 184/2, land admeasuring 75 Sq yards in Plot No. 151 in Sy. No. 184/2 and suit Scheduled Property D-1 to D-20 and declaring the documents executed by the Defendants No.1-63 and 68 as being null and void and not binding on the Plaintiffs.
2. Further, when the matter was called on 02.02.2025, the Hon'ble court vide order dated 02.02.2025 was pleased to permit substitute service in O.S No. 524 of 2021 and directed the plaintiff to issue notice against D1 – Mr. V.T Vijay Kumar, D6 – Mrs. P. Sangeetha, D8 – Mr. L. Sagar, D12 – Mr. Polam Sandeep Reddy, D15 – Mrs. Mamuduru Sailaja, D17– Mr. Giri Sambhaji, D23 – Mr.Gannoju Raghunandana Chary, D35 – Jija Bai, D43 – Shekhapure Bharat, D56 – G. Kalpana, D59 – K. Sridevi, D66 – P. Nagaraju, by way of paper publication.
3. Please note that the above matter is coming for hearing, and your appearance in person or through an advocate on 27.03.2025. If you fail to appear on the said date, the matter will be decided in your absence.

MOHAMMED OMER FAROOQ, Advocate
14 Law Chambers, 2nd Floor, 8-2-320/A, Road No.14, Resham Bagh, Banjara Hills, Hyderabad – 500034
Cell. No: +91 9989194006

24 నుంచి ఎవైసిఎ, టిడిసిఎ క్రికెట్ టోర్నీ

ట్రోఫీ, జెర్సీలు ఆవిష్కరించిన డిజిపి జితేందర్

హైదరాబాద్ ,మార్చి 20,ప్రభాతవార్త: ఈ నెల 24 నుంచి అమెరికన్ యూత్ క్రికెట్ అకాడమి (ఏవైసీఏ), తెలంగాణ జిల్లాల క్రికెట్ సంఘం (టీడీసీఏ రూరల్) అండర్ 17 క్రికెట్ టోర్నమెంట్ ఆరంభం కానుంది. ఏవైసీఏ జట్టుతో టీడీసీఏ రూరల్ వారియర్స్, రూరల్ రైజ ర్స్, రూరల్ పాంథర్స్ జట్లు రౌండ్ రాబిన్ పద్ధతిలో పోటీపడనున్నాయి. 50 ఓవర్ల ఫార్మాట్‌లో జరుగనున్న ఈ టోర్నమెంట్ ట్రోఫీలు, జెర్సీలను తెలంగాణ డిజిపి జితేందర్ గురు వారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రూరల్ క్రికెటర్లకు అంతర్జాతీయ స్థాయి పోటీతత్వం అందించేందుకు అమెరికన్ యూత్ క్రికెట్ అకాడమీతో టోర్నమెంట్ నిర్వహించటం అభినందనీయం అన్నారు. గ్రామీణ క్రికెటర్లు సత్తా, సామర్థం నిరూపించుకునేందుకు ఈ టోర్నమెంట్ ఓ మంచి వేదిక అని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో క్రికెట్ అభివృద్ధికి పాటుపడుతున్న టీడీసీఏకు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో టీడీసీఏ వ్యవస్థాపక అధ్యక్షులు, శాట్ మాజీ చైర్మెన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి, అమెరికన్ యూత్ క్రికెట్ అకాడమీ ప్రెసిడెంట్ అరుణ్ కొలిపాక, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ చైర్మెన్ రామిరెడ్డి, టీడీసీఏ కన్వీనర్లు ఉస్మాన్ అలీ, సయ్యద్ నవాజ్ షా, సు

మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

తుర్కయంజాల్ మార్చి 20 (ప్రభాతవార్త) తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో మాదిగ జేఏసీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు వదిగల్ల బాబు,ఉపాధ్యక్షులు మేతరి కుమార్ వారి ఆధ్వర్యంలో వర్గీకరణ చట్టబద్ధత అయిన సందర్భంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర బిజెపి నాయకులు బచ్చిగల్ల రమేష్ , తుర్కయంజాల్ మాదిగ జేఏసీ కన్వీనర్ కొంద్రు పురుషోత్తం, ఎమ్మార్పీఎస్ నాయకులు కొంగర రవి, కార్యక్రమంలో పాల్గొని తుర్కయంజాల్ చౌరస్తా అంబేద్కర్, జగ్జీవన్ రామ్‌ల విగ్రహాలకు పూలమాల సమర్పించి అనంతరం వర్గీకరణ సాధించిన ఉద్యమ నేత దళిత యోధుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి నాయకులు మైలారం బాబు ,స్థానిక అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కొమ్మని దర్శన్ ,బీఎస్పీ నాయకులు జంతుక సైదులు, రంజిత్ కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు సతీష్, గోపాల్,మాదిగ జేఏసీ నాయకులు గుడ్ల దయాకర్,చెక్క మహేందర్, మేతర శ్రీకాంత్, చెక్క శ్రీకాంత్ , కంతి యాదగిరి ,చెక్క ధనరాజ్,చెక్క నవీన్, గుడ్ల వినోద్ ,కానాపురం మహేష్ , మేతరి నవీన్, మేతరి అర్జున్ ,కొమ్మని వంశి , చెక్క శివ గణేష్, చెక్క బబ్లు, చెక్క లవ,చెక్క శ్రావణ్ ,తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డిని కలిసిన అధికారులు

మల్కాజిగిరి మార్చి20,ప్రభాతవార్త: క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని ఎస్.ఎన్.డి. పి అధికారులు కలిశారు.మోలాలి డివిజన్ పరిధిలోని ఆర్.టీ.సి.కాలనీ మెయిన్ రోడ్డు నుండి డాక్టర్ కృష్ణ నగర్ మీదుగా వెళ్లి బండ చెరువులో కలిసే విధంగా బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి ఒక కోటి డెబ్బై లక్షలు ఎమ్మెల్యే చొరవతో మంజూరైన సంధర్భంగా త్వరలోనే నిర్మాణ పనులు చేపడతామని ఎమ్మెల్యేకు అధికారికంగా తెలియశారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాధనంతో ప్రభుత్వం నిర్మిస్తున్న ప్రతి ప్రాజెక్టు యొక్క నాణ్యత ప్రమాణాలను అధికారులతో పాటు స్థానికులు కూడా పర్యవేక్షించినప్పుడే, ప్రజలకు ప్రయోజనం జరుగుతుందని, కట్టడాలు కూడా పకడ్బందీగా ఉంటాయని, మోలాలి బి.ఆర్.ఎస్.నాయకులు కార్యకర్తలు త్వరలో ప్రారంభం కానున్న ఈ ప్రాజెక్టు వద్ద ప్రతి రోజు పర్యవేశించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జె. ఏ.సి.వెంకన్న, అమీణుద్దీన్, భాగ్యానంద్ రావు, నవాబ్ దినేష్ తదితరులు ఆన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మల్కాజిగిరి మార్చి20,ప్రభాతవార్త: మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లకు చెందిన సి.ఏం.ఆర్.ఎఫ్ లబ్దిదారులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. మొత్తం పదిహేను మంది లబ్దిదారులకు ఆరు లక్షల యాభై ఎనిమిది వెయ్యిలా అయిదు వందల రూపాయలు విలువ చేసే చెక్కులను అందజేశారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

తుర్కయంజాల్ మార్చి 20 ప్రభాతవార్త : సిసి రోడ్డు శంకుస్థాపన చేస్తున్న కోసికే ఐల తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమ్మగూడ పరిధిలోని22వ వార్డు ప్రగతి నగర్ కాలనీలో సీసీ రోడ్డు శంకుస్థాపన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఐలయ్య గురువారం వారు మాట్లాడుతూ 22వ వార్డులో కాలనీల ప్రజలు ఇబ్బందులు పడకుండా సీసీ రోడ్లు, డ్రైనేజీ ఇంటింటికి మంచినీళ్లు, విద్యుత్ దీపాలు,మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఆయన అన్నారు. 22 వార్డులో కాలనీవాసులకు ఎలాంటి సమస్యలున్న , ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, సహకారాలతో ముందుండి కాలనీలు అభివృద్ధి చేయిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భగత్ నగర్ కాలనీ అధ్యక్షులు నర్సిరెడ్డి, గోపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చారి, శ్రీనివాస్ రెడ్డి, మనో రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పండుగలు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయి: కార్పొరేటర్ సలాం షాహిద్

ఇఫ్తార్ విందులో పాల్గొన్న కార్పొరేటర్ సలాం షాహిద్ తదితరులు

మలక్ పేట , మార్చి 20, ప్రభాతవార్త: పండుగలు సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని చావుని డివిజన్ కార్పొరేటర్ సలాం షాహిద్ పేర్కొన్నారు. చావుని డివిజన్ లో జరిగిన ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతసామరస్యాన్ని పెంపొందించడానికి ఇఫ్తార్ విందులు ఎంతో దోహదపడుతాయని పేర్కొన్నారు. ప్రజలందరూ కలిసిమెలిసి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దొడ్డి మల్లికార్జున్‌కు కెఎల్ఆర్ పరామర్శ

సరూర్‌నగర్, మార్చి 20 ప్రభాతవార్త: మాతృ వియోగం కలిగిన బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన యువ నాయకుడు దొడ్డి మల్లికార్జున్‌ను మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పరామర్శించారు. మల్లికార్జున్ తల్లి దొడ్డి భారతమ్మ మృతి చెందిందని తెలుసుకున్న ఆయన గురువారం ఉదయం బడంగ్‌పేట్‌లోని వారి నివాసానికి వచ్చి ఆమె భౌతిక కాయానికి నివాళులర్పించి మల్లికార్జున్‌ను పరామర్శించారు. అదే విధంగా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి కూడా బడంగ్‌పేట్‌కు విచ్చేసి భారతమ్మ భౌతిక కాయానికి నివాళులర్పించి మల్లికార్జున్‌ను పరామర్శించారు.

ఎల్‌బినగర్‌లో బిజెపి,కాంగ్రెస్ కార్పొరేటర్ల తీరు మార్చుకోవాలి

- బిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాలలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తో కలిసి కార్పొరేటర్లు పాల్గొన్న పేవర్ బ్లిప్పింగ్స్‌ను చూపిస్తున్న బి.ఆర్.ఎస్. మాజీ కార్పొరేటర్లు.

వనస్థలిపురం మార్చి.20.ప్రభాతవార్త : ఎల్.బి.నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపన కార్యక్రమాలకు తమకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సమాచారం ఇవ్వడం లేదని బి.జె.పి.,కాంగ్రెస్ కార్పొరేటర్లు చెప్పడం వాస్తవం కాదని బి.ఆర్.ఎస్ మాజీ కార్పొరేటర్లు పేర్కొన్నారు.వనస్థలిపురం మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ కార్పొరేటర్లు జిట్టా రాజశేఖర్ రెడ్డి, సామ తిరుమల రెడ్డి,పద్మా నాయక్,సాగర్ రెడ్డి,జిన్నారం విట్టల్ రెడ్డి లు మాట్లాడుతూ ఎచ్.ఎం.డి.ఏ, జి.ఎచ్.ఎం.సి. ల నుండి కోట్లాది రూపాలు ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి తీసుకువచ్చి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేశారన్నారు.ప్రతి అభివృద్ధి కార్యక్రమాల కు ఆయా కార్పొరేటర్ల కు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. కాగా కొందరు కార్పొరేటర్లు సమాచారం ఇవ్వలేదని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు.కొందరు కార్పొరేటర్లు తమ ప్రయోజనాల కోసం టి.పి.సి.సి.ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ ను కలిసి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై తప్పుడు సమాచారం ఇస్తున్నారని ఆరోపించారు.బి.జె.పి, కాంగ్రెస్ కార్పొరేటర్లు కుమ్మక్కై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ప్రజలు గమనిస్తున్నారని,రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారన్నారు.90 శాతం నిధులు ఎమ్మెల్యే తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేయిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో పూర్తి అయిన పార్కులను ప్రారంభించకుండా అడ్డుపడుతున్నది ఎవరో బి.జె.పి. కార్పొరేటర్లకు తెలియదా.ఒకసారి ఆత్మవిమర్శ న చేసుకోవాలన్నారు.ఇప్పటికైనా కార్పొరేటర్లు నిజానిజాలు తెలుసుకోవాలని, ఎమ్మెల్యే పై తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.అభివృద్ధి కార్యక్రమాలకు సమాచారం లేదని చెబుతున్న బి.జె.పి.,కాంగ్రెస్ కార్పొరేటర్లు ఫోటో ప్రదర్శనకు సిద్ధమా అని సవాలు విసిరారు. ఈ సమావేశంలో నాయకులు ప్రశాంత్,శ్రీనివాస్,రాంబాబు, మిట్టా రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు

బిఆర్ఎస్‌తో బిజెపి, కాంగ్రెస్ వైరం

-ఎమ్మెల్యే, వర్సెస్ కార్పొరేటర్ల రగడ
-ప్రోటోకాల్ పేరిట గొడవలు
-ఎమ్మెల్యేపై పోలీసులకు ఫిర్యాదు

ఎల్.బి.నగర్, మార్చి 20 ప్రభాతవార్త: ప్రశాంతంగా ఉన్న ఎల్బీనగర్ నియోజకవర్గంలో మూడు పార్టీల మధ్య వైరం చిలికిచిలికి గాలివాలాగా మారుతుంది. ప్రోటోకాల్ రగడతో మొదలైన పార్టీల మధ్య వివాదం కులం పేరుతో దూషించారనే ఆరోపణతో పార్టీల మధ్య వివాదం మరింత సీరియస్‌గా మారింది. అధికార కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష టిఆర్ఎస్, బిజెపి పార్టీల మధ్య గొడవల పరంపర కొనసాగుతోంది. ప్రోటోకాల్ అతిక్రమించి ఎమ్మెల్యే తమను అవమాన పరుస్తున్నారని బిజెపి కార్పొరేటర్లు ఆరోపిస్తున్నారు. మరో పక్క తనను అవమానపరిచే విధంగా వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ కార్పొరేటర్ ఎమ్మెల్యేపై పోలీస్ కేసు పెట్టారు. దీంతో ఎల్బీనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధుల మధ్య వైరం రోజురోజుకు పెరుగుతుంది. ఒకరిపై ఒకరు పోటీపడి అభివృద్ధి చేయాల్సింది ఉండగా కేవలం వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసమే వీరు ఆరాటపడుతున్నట్లుగా ఉందని ప్రజా ప్రతినిధుల తీరు పట్ల నియోజకవర్గ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మన్సురాబాద్ డివిజన్లో అభివృద్ధి పనుల విషయంలో ప్రతిసారి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆటంకం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నాడని తన డివిజన్లో సమాచారం లేకుండానే అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నాడని కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి ఆరోపిస్తున్నారు. తాను చేస్తున్న అభివృద్ధి పనుల విషయంలో ఎమ్మెల్యే తన పార్టీ అనుచరులను తనపైకి పుసిగొల్పే ప్రయత్నం చేస్తున్నారని కొప్పుల ఆరోపించారు. డివిజన్ అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేసిన బిఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసినప్పటికీ వారికి బుద్ధిరావడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రోటోకాల్ విషయమై ఎమ్మెల్యే, కార్పొరేటర్ల మధ్య చాలా రోజులుగా వివాదం కొనసాగుతూనే ఉంది. కాగా అధికార కాంగ్రెస్ కార్పొరేటర్ సుజాతనాయక్ ఎమ్మెల్యే, సుధీర్‌రెడ్డిల మధ్య కూడా మాటల యుద్ధం జరిగింది. ఎమ్మెల్యే మహిళా అని చూడకుండా తనపై అనుషిత వ్యాఖ్యలు చేశారని సుజాతనాయక్ ఎల్బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎమ్మెల్యే తనను టార్గెట్ చేసి అవమాన పరిచే విధంగా వ్యవహరిస్తున్నారని సుజాతనాయక్ ఆరోపిస్తున్నారు. ఈ విషయమై కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య రగడ కొనసాగుతూనే ఉంది. అయితే సుజాతనాయక్ ఇప్పటికీ మూడు పార్టీలు మారిందని, రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసమే ఎమ్మెల్యేపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మాజీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నాయకులు ఆమెపై మండిపడుతున్నారు. ఇలా ఎల్బీనగర్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో ఓపక్క బిజెపి, మరోపక్క కాంగ్రెస్ కార్పొరేటర్‌లు ఒకరిపైఒకరు ఆరోపణలు ప్రత్యారోపణలు చేసుకుంటున్నారు. రాజకీయంగా పట్టు నిలుపుకోవడానికి ఎమ్మెల్యే, కార్పొరేటర్లు నియోజకవర్గంలో పావులు కదుపుతున్నారనే చర్చ జరుగుతుంది. ఏడాది లోపు జిహెచ్ఎంసి ఎన్నికలు ఉండడంతో వీరి మధ్య రాజకీయ చదరంగం కొనసాగుతోందా అని నియోజకవర్గంలో చర్చించుకుంటున్నారు.

రూ.కోటి వ్యయంతో అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ఒపెన్ జిమ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

ఉప్పల్, మార్చి 20 ప్రభాతవార్త : చిలుకానగర్ డివిజన్‌లో సుమారు రూ.కోటి వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని బ్యాంక్ కాలనీలో స్ట్రామ్ వాటర్ డ్రైన్‌తోపాటు, కళ్యాణపురి, ఇందిరా నగర్‌లో బోరు, మోటర్ పనులు, హైకోర్టు కాలనీ నాలా పూడికతీత పనులు, చిలుకానగర్ గుట్టపై ఒపెన్ జిమ్‌లను ప్రారంభించినట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని అన్ని బస్తీలలో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నామని, డివిజన్ పరిధిలోని ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సిసి రోడ్డు, స్ట్రామ్ వాటర్ డ్రైన్‌లు, ఒపెన్ జిమ్‌లు, సివరేజి లైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్పొరేటర్ బన్నాల గీత మాట్లడుతూ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులు దశలవారిగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. నిధుల సేకరణలో ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిఇ వెన్నెలగౌడ్, ఎఇ రాధిక, పలువురు బిఆర్ఎస్ పార్టీ నేతలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కొండలరెడ్డి, జెల్లి మోహన్, గుడి మధుసూధన్‌రెడ్డి, పిట్టల నరేష్, అకిటి బాల్‌రెడ్డి, ఈరెల్లి రవీందర్‌రెడ్డి, బొల్లం లక్ష్మణ్, పలువురు కాలనీ సంఘం నేతలు పాల్గొన్నారు

అంగ వైకల్యం విజయాలకు అడ్డుకారాదు

సబితారెడ్డిని కలిసిన వీల్ ఛెయిర్ క్రికెట్ టోర్నీ విజేత జట్టు

సరూర్‌నగర్, మార్చి 20 ప్రభాతవార్త: అంగ వైకల్యం విజయాలకు అడ్డురాదని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ప్రయాస్ ఇండియా ఛారిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి వీల్ ఛైర్ క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన జట్టు సబితారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ఆమె టోర్నీ విజేతలను అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో విజయాలను అందుకోవచ్చని విజేత జట్టు నిరూపించారని అన్నారు. అంగ వైకల్యం ఎవరికీ శాపం కాదనీ అది విజయాలకు ఏమాత్రం అడ్డుకాదని నిరూపించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

దివ్యాంగురాలికి వీల్ చెయిర్ అందజేత

కాగా తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన జి.సోని అనే దివ్యాంగురాలికి ట్రై సైకిల్‌ను అందజేశారు. 40వ డివిజన్ జిల్లెలగూడ కార్పొరేటర్ సబితారెడ్డి చేతుల మీదుగా దివ్యాంగురాలికి ట్రై సైకిల్‌ను ఇప్పించారు. ఈ కార్యక్రమంలో సిద్దాల లావణ్య బీరప్ప, సంరెడ్డి వెంకట్‌రెడ్డి, దిండు భూపేష్‌గౌడ్, జె.శ్రీనివాస్ నాయక్, అబ్బనమోని గోపియాదవ్, జమాల్పూర్ సునీత బాలరాజ్, అవినాశ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే బలహీనవర్గాల అభ్యున్నతి

ఉప్పల్ చౌరస్తాలో జ్యోతిరావుపూలే చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, మార్చి 20 ప్రభాతవార్త : సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోనే బలహీనవర్గాలకు మేలు జరుగుతుందని, ఎస్సీ వర్గీకరణకు, బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు పెంపు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉప్పల్ చౌరస్తాలో పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌గౌడ్, డిసిసి అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి పిలుపు మేరకు డా.బి.ఆర్.అంబేడ్కర్, జ్యోతిరావుపూలే చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎం. పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని, బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత సిఎం రేవంత్‌రెడ్డికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందముల రజితరెడ్డి, డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్, అకారపు అరుణ్ పటేల్, రాజేష్ ముదిరాజ్, లింగంపల్లి రామకృష్ణ, బజారు జగన్‌గౌడ్, సి.రఘుపతిరెడ్డి, ఆగంరెడ్డి, కొంపల్లి బాలరాజు, తుమ్మల దేవిరెడ్డి, లుకాస్, అమరేశ్వరి, భాస్కర్‌రెడ్డి, పి.నాగరాజు, మహంకాళి రాజు, ఎన్.మహేందర్, శ్రీనివాస్‌రెడ్డి, సత్తిరెడ్డి, బొట్టు రాజేష్, గణేష్, శంకర్,జంగయ్య, రఘునాద్‌రెడ్డి, రాంరెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీను, నాగారం వెంకటేష్, సుఖ జీవన్, బాకారం అరుణ్, వెంకట్‌రెడ్డి, రాజు, మధన్‌గౌడ్, సుధాకర్, డేవిడ్, అన్వర్, ప్రశాంత్‌రెడ్డి, నవీన్‌గౌడ్, చంద్రశేఖర్‌రెడ్డి, వంశీగౌడ్, పాలడుగు వంశీ, ఎం.రాఘవేందర్, పి.హనుమతు, సుమన్‌రెడ్డి,అంజయ్య, పల్లె రమేష్, జగదీష్, గీత, సంధ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

శారదా లక్ష్మీనర్సింహస్వామి సప్తమ బ్రహ్మోత్సవాలు ప్రారంభం



బ్రహ్మోత్సవాలకు హాజరైన సచ్చితానంద సరస్వతి స్వామి

సరూర్‌నగర్, మార్చి 20 ప్రభాతవార్త: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 20వ డివిజన్ జిల్లెలగూడ ఓల్డ్ గాయత్రీ నగర్ శ్రీ శారదా లక్ష్మీ నర్సింహ స్వామి దేవాలయంలో సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీమద్గురు ఆదిశంకరాచార్య శ్రీశ్రీ స్వయంప్రకాశ సచ్చితానంద సరస్వతి స్వామి మంగళశాసనములతో ఈ నెల 23వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం మంగళవాయిద్యాల మధ్య దేవతా మూర్తుల మేలుకొలుపు, సుప్రభాత సేవలతో తొలి రోజు కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామీజీతో పాటు బ్రహ్మశ్రీ బంగారయ్య శర్మ, ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బి.రాజేశ్వర్‌రెడ్డి, సామిరెడ్డి, మధుకర్‌రెడ్డి, చల్లా బాల్‌రెడ్డి, కిశోర్‌రెడ్డి, వెంకటేశ్, శ్రవణ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, బాలస్వామి, మల్లారెడ్డి, 20వ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంటేరు నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

మాసబ్ చెరువులో ఆక్రమణలు తొలగింపు

తుర్కయంజాల్ మార్చి 20 ప్రభాతవార్త : మాయమైపోతున్న మాసబ్ చెరువును ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కాపాడుతున్నారు. అసెంబ్లీలో చెరువుల ఆక్రమణపై గళమెత్తడంతో తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మాసాబ్ చెరువులో హైడ్రా అధికారులు చర్యలు చేపట్టారు. దాదాపు 495 ఎకరాల మా సబ్ చెరువు అక్రమార్కుల కబందహస్తాల్లో చిక్కుకొని మాయమైపోతుందని కాల్వలను తూములను మాయం చేయడం వల్ల స్థానిక గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది. చుట్టు ప్రక్కల చెరువుల్లో కొందరు రియల్ స్టేట్స్ అక్రమంగా మాసబ్ చెరువు చుట్టూ మట్టిని పూడ్చి వేస్తున్నారు. ఎక్కడ చూసినా కబ్జాకోరులే గతంలో అక్రమంగా నిర్మించిన రోడ్డును ఎసిబిలసాయంతో తొలగిస్తున్నారు. హైడ్రా అధికారులు మాట్లాడుతూ మాసబ్ చెరువులో ఎఫ్ టి ఎల్ లోపల మట్టి పోసిన కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోసినా మట్టిని ఎత్తివేయాలి మాసబ్ చెరువును వెంటనే సాటిలైట్ సర్వే చేసి ఎఫ్ టి ఎల్ హద్దురాలు ఏర్పాటు చేసి చెరువును కాపాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో హైడ్రా అధికారులు, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో పాటు ఇబ్రహీంపట్నం ఎసిపి రాజు తదితరులున్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించడం అభినందనీయం : వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్

రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్, చిత్రంలో భోనగిరి చంద్రశేఖర్ తదితరులు

మలక్ పేట ,మార్చి 20, ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించడం అభినందనీయమని హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. ముసారాంబాగ్ డివిజన్ శాలివాహన నగర్ లో టిపిసిసి ఎస్సి సెల్ కన్వీనర్ బోనగిరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర్ రాజనర్సింహ, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ తదితరులు విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక, రాజకీయ, సామాజిక, విద్య, ఉపాధి తదితర అన్ని రంగాలలో అందరికీ సమాన హక్కులు కల్పించాలని చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని తీసుకుని దేశంలోనే మొట్టమొదటి సారిగా రాష్ట్రంలో ఒక బృహత్ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించడం చారిత్రాత్మకమైన నిర్ణయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తరుణ్, చిట్టుపాక ప్రభాకర్, వినోద్, కృష్ణ, రామచందర్, నరేందర్, జంగయ్య, బకరం యాదగిరి, కుమార్, మధుమోహన్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అత్యుత్తమ సేవలు అందిస్తున్న ఆర్టీసీ

ఉత్తమ అవార్డులను సాధించిన సిబ్బందిని సన్మానిస్తున్న అధికారులు

మలక్ పేట , మార్చి 20, ప్రభాతవార్త: ఆర్టీసీ అధికారులు, సిబ్బంది ప్రజలకు అత్యుత్తమ సేవలను అందిస్తున్నారని రీజనల్ మేనేజర్ సుచరిత పేర్కొన్నారు. దిల్ షుక్ నగర్ ఆర్టీసీ డిపోలో జరిగిన కార్యక్రమంలో జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఢిల్లీలో కిరణ్ బేడీ చేతుల మీదుగా అవార్డులను తీసుకున్న కండక్టర్లు శ్రీదేవి, అనితలను ఘనంగా సన్మానించి అభినందించారు. అదేవిధంగా జనవరి, ఫిబ్రవరి నెలలకు సంబంధించి ప్రగతి చక్ర పురస్కారాలకు ఎంపికైన ఉత్తమ డ్రైవర్లకు అవార్డులు, నగదు పురస్కారాలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్లు మాధవి,